

# జనరల్
STATE & REGIONAL NEWS

## ఇంటర్ ఫలితాల్లో బిసి గురుకుల విద్యార్థుల విజయకేతనం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంటర్ ఫలితాల్లో మహాత్మా జ్యోతి బా పూలే బిసి గురుకుల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో పాటు రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం కంటే అధిక ఉత్తీర్ణత సాధించారు. పది లోపు ర్యాంక్ లు 108 మంది సాధించగా, 7649 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించి సీనియర్ ఇంటర్ ఫలితాల్లో తమ సత్తాను చాటారు. సీనియర్ ఇంటర్ పరీక్షలకు 12,612 హాజరవ్వగా, వీరిలో 10,489 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏ గ్రేడ్ (75 శాతం మార్కులు) సాధించిన విద్యార్థులు 7649 మంది, బి గ్రేడ్ (60శాతం మార్కులు) సాధించిన విద్యార్థులు 2347 మంది ఉన్నారు. జూనియర్ ఇంటర్ పరీక్షలకు 12,813 విద్యార్థులు హాజరవ్వగా, 10,014. మంది ఉత్తీర్ణత సాధించారు. 346 మంది విద్యార్థులు పది లోపు ర్యాంకులను సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు సాధించిన బోధనా సిబ్బందిని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, మహాత్మా జ్యోతి బా పూలే బిసి గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బి.సైదులు అభినందించారు.

# భూభారతి అమలుపై కలెక్టర్ల ప్రత్యేక శ్రద్ధ

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపైన జిల్లా కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధవహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలం చొప్పన 28 మండలాల్లో ప్రయోగాత్మకంగా 'భూభారతి చట్టాన్ని' అమలు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ ఆలోచనలు , ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి 'భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్' తదితర అంశాలపై కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రస్తుతం భూభారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు మండలాల్లోని తహశీల్దార్ల నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాల్లోని 28 మండలాలకు చెందిన తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, మరో ఇద్దరు అధికారులకు భూ భారతి చట్టంపై వర్క్‌షాపును నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన, చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, ఈ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి, ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు.

భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ఇప్పటి వరకు భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్‌లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈనెల 30వ తేదీ లోపు ప్రయోగాత్మక మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా ప్రయోగాత్మక మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

**మే మొదటి వారంలోపు లబ్ధిదారులను ఎంపిక చేయండి..**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటి వారంలోగా పూర్తి చేసి, నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి, అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మిస్తే డబ్బులు విడుదల చేయాలని మంత్రి సూచించారు. నిర్మాణ దశలను బట్టి లబ్దిదారులకు ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలన్నారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఎల్.ఆర్.ఎస్. గడువు పెంచబోం :**

ఎల్ ఆర్ ఎస్‌కు గడువు ఈ నెల 30వ తేదీతో ముగుస్తుందని, మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉన్నదని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈసమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్, ఎం ఎయుడి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,గృహ నిర్మాణ సంస్థ ఎండి,విపి గౌతమ్, సిసిఎల్ఎ డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు
# రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం కీలకం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ మధ్య ఇటీవల జరిగిన 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఒప్పందమే గొప్ప నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు వచ్చే నెల(మే) రెండో వారంలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ బిహెచ్ ఇఎల్‌కు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రాజస్థాన్ మధ్య గతంలో చేసుకున్న సోలార్, థర్మల్ విద్యుత్ ఒప్పందాల' నేపథ్యంలో హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్‌తో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి గొప్ప నిదర్శనమన్నారు. 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు కంపెనీలు సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

అలాగే రాజస్థాన్ లో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల కోసం భూ పరిశీలన ఒక సారి పూర్తయిందని, మరో సారి అధికారుల బృందం అక్కడికి వెళ్లి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఇరు రాష్ట్రాల్లోని భౌగోళిక పరిస్థితులను గొప్ప అవకాశంగా మార్చుకునేందుకు చేసుకున్న ఈ ఒప్పందం ప్రకారం విద్యుత్ ప్లాంట్లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని, తద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించేందుకు వీలవుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో హరిత ఇంధన ఉత్పత్తి దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న విషయాన్ని భట్టి ప్రస్తావించారు. తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుపై మంచి పురోగతి ఉండటంతో రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఒప్పందం అమలులో భాగంగా ఆర్ వియుఎన్ ఎల్ నుంచి కూడా సమన్వయ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సిఎండి ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్లు, రాజస్థాన్ ఆర్ వి యుఎన్ ఎల్ చీఫ్ ఇంజనీర్ వి.పి గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాది దాడిలో ఐబి అధికారి మృతి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) అధికారి మనీష్‌రంజన్ చనిపోయారు. బీహార్‌కు చెందిన మనీష్‌రంజన్ ఇటీవలే పదోన్నతి పొంది కోఠిలోని ఐబి కార్యాలయంలో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎల్‌టిసి సెలవుపై భార్య, పిల్లలతో కలిసి ఇటీవలే అతను విహార యాత్రకు వెళ్లారు. మంగళవారం పహల్గాంలో ఉగ్రవాదుల జరిపిన కాల్పుల్లో భార్య పల్లవి మాత్రమే బ్రతికింది, మనీష్‌తో పాటు అతని ఇద్దరు కుమారులను కూడా ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారు.పిల్లలు భారతీయ విద్యాభవన్‌లో చదువుతున్నారు.మనీష్‌రంజన్‌తో పాటు అతని ఇద్దరు పిల్లల్ని ఉగ్రవాదులు చంపేశారని తెలియగానే జూబ్లీహిల్స్‌లోని ఐబి క్వార్టర్స్‌తో పాటు కోఠిలోని ఐటి కేంద్ర కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రైతుల భూ సమస్యల పరిష్కారం భూ భారతితో తోనూ సాధ్యం కాదు

రైతు సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో కూడ రైతుల భూ సమస్యలకు పరిష్కారం సాధ్యమైయ్యే అవకాశం కనిపించడంలేదని పలువురు రైతు సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం భూభారతి చట్టం భూ సమస్యలను పరిష్కరిస్తుందా ? అనే అంశంపై రౌండ్ టేండ్ సమావేశం జరిగింది. తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షుడు పి.జంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాల నాయకులు మల్లారెడ్డి , మాజీ డైరెక్టర్ సుబ్బారావు టీ సాగర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మదుపతి ప్రభువు లింగం, కౌన్సిల్ సభ్యుడు డిజి నరేంద్ర ప్రసాద్, సంయుక్త త కిసాన్ మోర్చా నాయకులు చంద్రారెడ్డి ,శోభన్ , జూల వెంకయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరం పేరుతో గత ప్రభుత్వం ధరణి చట్టం తేగా, రైతులను ఇబ్బందుల పాలు చేసిన చట్టాన్ని బంగాళాఖాతంలో కలుపుతామన్న ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన తర్వాత భూ భారతి చట్టాన్ని తెచ్చారన్నారు. అయితే కేవలం కొద్దిపాటి సవరణలతో ఈ నూతన చట్టం భూభారతి తీసుకురావడంతో రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తుందన్న నమ్మకం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. భూ సమగ్రగా సర్వే జరుపకుండా రైతుల ఇబ్బందులను సవరించలేరన్నారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి సాదా బైనామాల పట్టాలు , వారసత్వ పట్టాల మార్పిడి, తహసిల్దార్ రెవిన్యూ కోట్లలోని ప్రాథమిక పరిష్కారాలు జరిగేలా నిబంధనలను సవరించాలని వారు డిమాండ్ చేశారు.

## జడ్జీల బదిలీలు వద్దు

హైకోర్టు బార్ అసోసియేషన్

**హైదరాబాద్ :** హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్, జస్టిస్ పి.శ్రీసుధలను బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు సిఫారసులను నిలిపివేయాలని కోరుతూ హైకోర్టు బార్ అసోసియేషన్ మంగళవారం తీర్మానించింది. బదిలీలతో ఏర్పడుతున్న ఖాళీలను భర్తీ చేయడంలేదని, తెలంగాణ న్యాయమూర్తుల బదిలీల సిఫారసులను ఉపసంహరించుకోవాలని అత్యవసర సమావేశం తీర్మానించింది. బార్ అసోసియేషన్ తరఫున సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌ను కలవాలని తీర్మానించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ అధ్యక్షతన సమావేశం మంగళవారం జరిగింది.

### మోసాలకు పాల్పడుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై
# చీటింగ్ కేసు నమోదుచేయాలి

ఎఐఎస్ఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జెఈఈ మెయిన్స్ తప్పుడు ర్యాంకులతో విద్యార్థులను మోసం చేస్తున్న నారాయణ , శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యాలతో పాటు ఈ విద్యాసంస్థలకు బ్రాండ్ అంబాసిడర్లుగా కొనసాగుతున్న సినీ తారలు శ్రీ లీల, అల్లు అర్జున్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందంచేయాలని రాష్ట్ర డిజిపి జితేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకు ముందు డిజిపి కార్యాలయం ఎఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు జెఈఈ ర్యాంకుల విషయంలో అనేక అక్రమాలకు పాల్పడ్డిన శ్రీచైతన, నారాయణ విద్యా సంస్థలపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ నెల19వ తేదీన జేఈఈ మెయిన్స్ ఫలితాలు దేశవ్యాప్తంగా ఎన్‌టిఏ విడుదల చేయగా, మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ తమ విద్యార్థులేనని నారాయణ, కాదు తమ విద్యార్థులేనంటూ శ్రీ చైతన్యలను పోటీ పడి మరీ వార్తాపత్రికల్లో యాడ్స్‌కు ఇచ్చుకున్నారన్నారు. జెఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా స్థాయిలో 4,9,12, 36ల ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ వారే నంటూ ఈ రెండు సంస్థలు పేర్కొన్నాయని, మరీ ఒక్క విద్యార్థి ఒకే విద్యా సంవత్సరంలో రెండు కళాశాల్లో ఏవిధంగా చదువుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలకు కూడా బ్రాండ్ అంబాసిడర్ లుగా శ్రీ లీల, అల్లు అర్జున్ ఈ తప్పుడు ర్యాంకులను ప్రమోషన్లు చేస్తున్నారన్నారు. వీరందరిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పొరేట్ విద్యా సంస్థలకు ఎవరూ బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించరాదని, విద్యాశాఖ వెంటనే ప్రకటన విడుదల చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, కార్యవర్గ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, నాయకులు అరుణ్, హరీష్, రఘు,వెంకటేష్, అరవింద్, రాజేష్ పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రవాద దాడి పిరికి పంద చర్య

సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్.కె.నారాయణ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల దాడి పరికిపందచర్య అన్నారు. కాల్పులు జరపడం, ఈ కాల్పుల్లో అమయాకులైన పర్యాటకులు ప్రాణాలు కొల్పోవడం అత్యంత బాధాకరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తీవ్రంగా ఖండించారు.అమాయకుల ప్రాణ నష్టం పట్ల ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు మరియు బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కాల్పుల్లోగాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని నారాయణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# బత్తుల సిద్ధేశ్వర పటేల్ దీక్ష విరమణ




**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** దేశ జనగణనతోపాటు కులగణన చేయాలని, రాష్ట్ర బిసి బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని ఢిల్లీ తెలంగాణ భవన్ వద్ద 22 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఆజాదీ జెఎసి చైర్మన్, హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర పటేల్ మంగళవారం దీక్ష విరమించారు. ఒబిసి ఇంటెలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పటేల్‌కు నిమ్మరసం ఇచ్చి, దీక్షను విరమింపజేశారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కులగణన చేయాలని ఆళ్ల రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ ఎంపి సంజయ్‌సింగ్, సూరజ్ మండల్, ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ నేషనల్ ఒబిసి చైర్మన్ అనిల్ జైహింద్, సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్.కె.ఎస్. చౌహన్, బిసి ఆజాద్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్‌కుమార్, అంబేద్కర్ ఆజాదీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగర నరహరి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు చాపర్తికుమార్ గాడ్గే తదితరులు ఉన్నారు.

# నేడు హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్‌కు సర్వం సిద్ధం : ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. బుధవారం ఉదయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల జరుగనుంది. ఏప్రిల్ 25న శుక్రవారం కౌంటింగ్ జరుగనుంది. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 112 మంది ఓటర్లు ఉన్నారని, బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. రెండు పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందితో పాటు మరి కొంత మంది సిబ్బందిని రిజర్వ్‌లో పెట్టామని చెప్పారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నలుగురు చొప్పున సిబ్బంది ఉంటారని, పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సుమారు 200 నుండి 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. దాదాపు 500 మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో పలుపంచుకోనున్నారని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజు ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులకు మినహా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో పనిచేసే మిగితా ఉద్యోగులకు 23న సెలవు దినంగా ప్రకటించినట్లు తెలిపారు. ఆ ఉద్యోగులందరూ జూన్ నెల రెండో శనివారం 14 కార్యాయ విధులకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ఎన్నికలు) అలివేలు మంగతాయారు, హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ రవి పాల్గొన్నారు.

**112 ఓటర్లకు రెండు పోలింగ్ కేంద్రాలు..**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో చిరకాల ప్రత్యర్థులుగా ఉన్న ఎంఐఎం, బిజెపి పార్టీలు బరిలో నిలిచాయి. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బిజెపి అభ్యర్థి గా గౌతమ్ రావు పోటీలో ఉన్నారు. పోటీలో ఉన్న బిజెపి, ఎంఐఎంలు ఎవరికి వారు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటర్లుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన జిహెచ్‌ఎంసి కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు (ఎంపి, ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి) ఉన్నారు. 112 మొత్తం ఓటర్లు కాగా, కార్పొరేటర్లు 81, ఎక్స్ అఫిషియో సభ్యులు 31 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎంఎల్‌సి ఎన్నికపై రాజకీయ పార్టీలు చేసే వాదనలకు నేటి సాయంత్రానికి బ్రేక్ పడనుంది. పోలింగ్ బూత్ నెంబర్ 1లో ఎంపి, ఎంఎల్‌సి, ఎంఎల్ఎలు, పోలింగ్ బూత్ నెంబర్ 2లో 81 మంది కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటులు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రంలో నలుగురు చొప్పున సిబ్బంది విధులలో ఉంటారు. ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉంటారు. రెండు పోలింగ్ స్టేషన్‌లకుగాను మరో నలుగురు సిబ్బందిని ఎక్కువగా అదనంగా నియమించారు. ఓటింగ్ మెటీరియల్‌తో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

**22 ఏళ్లుగా ఏకగ్రీవం..**సరిపడా సంఖ్యా బలం లేకపోయినప్పటికీ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి తొలిసారి బరిలో నిలిచింది. ఇరవై రెండేళ్లుగా ఏకగ్రీవం అవుతున్న హైదరాబాద్ జిల్లా ఎంఎల్‌సి ఎన్నికలు ఏకగ్రీవం అవుతున్నాయి. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరుగుతోంది. దీంతో ఈ ఎన్నికలపై రాజకీయ వర్గాల్లో కొంత ఉత్కంఠ నెలకొంది.

**పార్టీల బలాబలాలు :** హైదరాబాద్ జిల్లా పరిధిలో రాజకీయ పార్టీల బలాబలాలు ఈ విధంగా ఉన్నాయి. ఎంఐఎం పార్టీకి 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ అఫిషియో సభ్యులు కలిపి మొత్తం 50 మంది ఉన్నారు. బిజెపికి 18 మంది కార్పొరేటర్లు, 6గురు ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 24 మంది ఉన్నారు. కాంగ్రెస్‌కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు సహా మొత్తం 14 మంది ఉన్నారు. బిఆర్ఎస్‌కు 15 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ ఆఫీషియో సభ్యులతో మొత్తం 24 మంది ఉన్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ పోలింగ్‌కు దూరం ఉంటామని ప్రకటించింది. కాంగ్రెస్ మాత్రం తమ సభ్యులు అందరూ ఓటు హక్కును వినియోగించుకుంటారని, ఎన్నికల వ్యవస్థపై తమకు నమ్మకం ఉందని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. పోలింగ్ పాల్గొనే ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్‌లకు బిజెపి మాక్ పోలింగ్ సైతం నిర్వహించింది.

**హైదరాబాద్‌లో ఎంఎల్‌సి ఎన్నికకు ట్రాఫిక్ ఆంక్షలు..**

హైదరాబాద్ ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు అమలులో ఉంటాయన్నారు. జిహెచ్‌ఎంసి టి జంక్షన్ నుంచి బిఆర్‌కె భవన్ జంక్షన్ వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. జిహెచ్‌ఎంసి టి జంక్షన్ దగ్గర రోడ్డు మూసివేస్తారు. లిబర్టీ, బషీర్‌బాగ్ వైపు నుంచి బిఆర్‌కె లేన్ ద్వారా తెలుగు తల్లి జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను జిహెచ్‌ఎంసి టి జంక్షన్ దగ్గర అంబేడ్కర్ విగ్రహం వైపు మళ్లించనున్నారు. ప్రయాణికులు పైన పేర్కొన్న ట్రాఫిక్ మళ్లింపును గమనించి, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.


# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి




ప్రజాపక్షం/కొందుర్గు : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ముఖ్య చౌరస్తా నుంచి దళితవాడలోని కమ్యూనిటి హాల్ వరకు పాదయాత్రను నిర్వహించారు. అనంతరం జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహాత్మాగాంధీని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను బిజెపి ప్రభుత్వం అవమానిస్తుందని, స్వయాత్తు కేంద్ర హోం మంత్రి జై భీం అంటే దేవుడా అం టూ ప్రశ్నించి, అవమానించారని, ప్రజలు అప్రమత్తం లేకపోతే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎ కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సిదా మోదర్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శివాని బాలిక కళాశాల టాప్




ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలడించిన ఇంటర్‌ఫలితాల్లో హస్తినాపురం డివిజన్‌లో ఉన్న శివాని బాలికల కళాశాల రాష్ట్రం లో మొదటి స్థానంలో నిలిచిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె రామ్‌రెడ్డి, కళాశాల కార్యదర్శి వి.సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపల్ అనితలు మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో 470 మార్కులకు గాను దీకొండ పూజితకు 467, 466 రోహిని, 464 హర్షిత యాదవ్, వారితో పాటు దాదాపు 10మందికిపైగా స్టేట్ ర్యాంక్‌లో నిలిచా రు. రెండోవ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసీలో 1000 మార్కులకు గాను 985 తెర్ర వర్షిత సాధించగా, 983 శ్రావ్య, 981 పూజిత, 976 సభనా, 975 శ్రీజా వారితో పాటు నలుగురు స్టేట్ ర్యాంక్‌లో నిలించారు. స్టేట్ ర్యాం కు సాధించిన విద్యార్థులకు కళాశాల యజమాన్యం వారి అభినందించారు.

## విజయకేతనం ఎగురవేసిన విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు





ప్రజాపక్షం/షాద్‌నగర్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఎం.రాజేశ్వరీ, రియా సర్కారులకు 467/470 (టౌన్ టాపర్), బిపిసి విభాగంలో ఎం.సహస్ర 436/440 (టౌన్ టాఫర్), సిఇసి విభాగంలో గౌతమ్‌రెడ్డి, జోహా బతుల్‌లకు 494/500 (టౌన్ టాపర్, ఎంఇసి విభాగంలో భవిత 488/500 (టౌన్ టాఫర్)లతో పాటు ఎంపిసిలో షణుఖ్మ ప్రియ 466/470, బిపిసిలో 428/470, సిఇసిలో మౌనిక 490/500, ఎంఇసిలో ఆఫీష్ కుమార్ 480/500 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్ తెలిపారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో సయ్యద్ ఫైజాన్ అలీ 994/1000 (టౌన్ టాఫర్), బిపిసి విభాగంలో ఆర్.చందన 993/1000 (టౌన్ టాఫర్), సిఇసిలో సాహితి 982/1000 పట్టణ టాఫర్, ఎంఇసిలో ప్రంజల్ షా 973/1000, ఎంపిసిలో బి.చందన, గ్రీష్మా ఇద్దరికి 989/1000, బిపిసిలో985/1000, 983/1000, సిఇసిలో శిరీన్ 959/1000, గౌసియా బాను 954/1000 మార్కులు సాధించి పట్టణ టాఫర్లుగా నిలిచినట్లు తెలిపారు.

### విశ్వభారతి విద్యార్థులు మార్కుల ప్రభంజనం

విశ్వభారతి కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ చూపించడంతో కళాశాల అధ్యాపక బృందం వారిని ప్రత్యేకంగా అభినంధించారు. ఎంపిసి విభాగంలో కార్తికేయని 466/470, సిరివల్లి 462/470, కె.భావన 459/470, రాజవర్ధన్ 458/470, రత్నప్రియ 458/470, బైపిసి విభాగంలో మహేష్ నాయక్ 436/440, మానస 435/440, సోనీ 432/440, అక్షిత 431/440, తేజశ్రీ 427/440, సిఇసి విభాగంలో ప్రసన్న 487/500, స్రవంతి 481/500,అమాన్ 476/500, భానుశ్రీ 468/500, దివ్య 463/500, ఎంఇసి విభాగంలో కారుణ్యవల్లి 445/500మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శివకుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో శ్రీభవాని 993/1000, భవ్య 990/1000, స్ఫూర్తి 988/1000, తపస్వీ 980/1000, సాయి అమృత 970/1000, బైపిసి విభాగంలో గౌరవ్‌సింగ్ 990/1000, స్ఫూర్తి 986/1000, సలోని 986/1000, హుమెరా 985/1000, హర్షవర్ధన్ 979/1000, శ్రీగమన 976/1000, అక్షయ 976/1000, సిఇసి విభాగంలో అబ్దుల్ అజీజ్977/1000, సారా అంజుమ్ 961/1000, ఆయుష్ పరేక్ 948/1000, విజయ శంకర్ 946/1000, పూజా చౌదరి 936/1000, ఎంఈసి విభాగంలో రాధిక 965/1000, సౌమ్య 958/1000, పల్లవి 945/1000మార్కులు సాధించినట్లు తెలిపారు.

## నారాయణ విద్యార్థుల ప్రభంజనం



ప్రజాపక్షం/ సరూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన ఇంటర్ పరిక్ష ఫలితాల్లో మొదటి, ద్వితీయ ఫలితాల్లో దిల్‌షుఖ్‌నగర్ గడ్డిఅన్నారం బ్రాంచ్ కె.చెందిన నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం కళాశాలలో కోర్ డీన్ రాధకృష్ణ మాట్లాడుతూ మొదటి ఇంటర్ ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించినట్లు వెల్లడించారు. ఎస్. సాయి అనన్య 467, పి.మానస467, యం.రాజేష్466, వి.అక్షయ466, కె.నిషాంత్466, కె.హర్షవర్ధన్466, పి.జెశ్వంత్ 466 లతో పాటు పలువురు విద్యార్థులు ప్రతిభకనబరిచిన వారిలో ఉన్నారని వెల్లడించారు. విద్యార్థులను పుష్పగుచ్చాలను అందించి కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో డిజియం రాజు, డీన్ అమరేందర్, ప్రిన్సిపల్ బుచ్చిరెడ్డి, ఏఓ పుటం విజేందర్‌పటేల్, వైస్ ప్రిన్సిపల్ ఎస్. నర్సిరెడ్డి, గణేష్, ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు సాధించిన వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల



ప్రజాపక్షం/గండిపేట: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయిలోనే ప్రథమ శ్రేణి మార్కులు సాధించిన సి.అక్షయ మంగళవారం ప్రకటించిన ఇంటర్ మీడియట్ ప్రథమ ద్వితీయ సింవత్సర ఫలితాలలో వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల నుంచి ప్రథమ సంవత్సరం 470 మార్కులకు 469 మార్కులు సాధించిన సి. అక్షయ రాష్ట్రంలోనే ఎవరికి అందనంత శికరగ్ర స్థాయిలో నిలిచింది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ మా కళాశాలకు మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులకు సహకరించిన అధ్యాపక బృందానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. 468 నుంచి 460 కి పైగా 71 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు మాకు చాలా గర్వకారణమని వారు తెలియజేశారు.

# బతుకమ్మ కుంటకు న్యాయం

చారిత్రక తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు



ప్రజాపక్షం/హైదరాబాద్: బతుకమ్మ కుంట విషయంలో హైడ్రా వాదన నిజమైంది. మంగళవారం సిటీ సివిల్ కోర్టు చారిత్రక తీర్పునిచ్చింది. బతుకమ్మ కుంట చెరువు కాదు.., ఆ స్థలం నాదే అని కోర్టుకెక్కిన యెడ్ల సుధాకర్ రెడ్డి వాదనలో నిజం లేదని తేల్చి చెప్పింది. యెడ్ల సుధాకర్ రెడ్డి వేసిన రిట్ పిటిషన్‌ను సిటీ సివిల్ కోర్టు డిస్మిస్ చేసింది. రెవెన్యూ రికార్డులు, విలేజ్ మ్యాప్‌లు, శాటిలైట్ ఫొటోలు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా బతుకమ్మ కుంటపై హైడ్రా తరపు న్యాయవాదులు వాదనలను బలమైన వినిపించారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం సిటీ సివిల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వర రావు బతుకమ్మ కుంటకు ప్రాణం పోస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలిగాయి. నగరంలో చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన హైడ్రాకు ఈ తీర్పు ఊరటనిచ్చినట్టయ్యింది. ఈ తీర్పును హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్వాగతించారు. హైడ్రా తరఫున వాదనలు వినిపించిన హైడ్రా, హెచ్ ఎండిఏ, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కె. అనిల్ కుమార్, ఎస్. శ్రీనివాస్, బి. అజయ్, ప్రభుత్వ తరపు న్యాయవాది బి. జనార్దన్, హైడ్రా లీగల్ అంశాలను పరిశీలిస్తున్న ఇన్స్‌స్పెక్టర్ మోహన్, హైడ్రా న్యాయ సలహాదారు శ్రీనివాస్‌తో పాటు ఆయన సహచర న్యాయవాదులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ అభినందించారు.

**ఫిబ్రవరిలో పనులు.. :** ఫిబ్రవరి 18వ తేదీన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను హైడ్రా ప్రారంభించింది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది. బతుకమ్మ కుంట బతికే ఉందని నిరూపించింది. అంబర్‌పేట మండలం, బాగ్‌అంబర్‌పేట్‌లోని సర్వే నంబరు 563లో 1962 63 లెక్కల ప్రకారం బతుకమ్మకుంట విస్తీర్ణం 14.06 ఎకరాలు కాగా, బఫర్ జోన్‌తో కలిపి మొత్తం వైశాల్యం 16.13 ఎకరాలు. కబ్జాలకు గురై బతుకమ్మ కుంట బక్క చిక్కిపోయి కేవలం 5.15 ఎకరాలుగా మిగిలిపోయింది. దీనిని అభివృద్ధి చేయాలని స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ ఉన్న నివాసాల జోలికి వెళ్లకుండా ఉన్న స్థలంలోనే చెరువును అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్థానికుల నుంచి హైడ్రాకు పూర్తి మద్దతు లభించింది. మంగళవారం కోర్టు తీర్పుతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. వెంటనే పనులు చేపట్టి, వర్షాకాలం నాటికి చెరువు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని హైడ్రాను స్థానికులు కోరారు. వచ్చే బతుకమ్మ సంబరాలు అక్కడే చేసుకునేలా చెరువును అభివృద్ధి చేయాలని, హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామని స్థానికులు ముందుకొచ్చారు.

## ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ఇపిఒ పోరాటం అభినందనీయం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ కీ వ్యతిరేకంగా ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్(ఇపిఒ)చేసే పోరాటం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం దరిత్రి దినోత్సవాని పురస్కరించుకొని ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్(ఇపిఒ) ఆధ్వర్యంలో ప్రింట్ చేసిన క్లాత్ బ్యాగ్‌లను ఇపో రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్యతో కలిసి కొంగర కలాన్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్(ఇపిఒ) పర్యావరణ సంస్థ ప్లాస్టిక్‌కీ వ్యతిరేకంగా చేసే కార్యక్రమం చాలా అభినందనీయమని అన్నారు.ప్లాస్టిక్ మహా భూతన్ని నీవరించాలంటే క్లాత్ బ్యాగ్ లపై ప్రజలకు చైతన్యం కల్పించాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడటం కోసం ప్రజలందరు చైతన్య కావాలసిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మనతోపాటు భూమి మీద ఉన్న అనేక జీవరాసులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయని అన్నారు.అందుకోసం భూమికీ ఎలాంటి నష్టం రాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన చెప్పారు. వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఇపో రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక అభివృద్ధి కాదు.ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కూడా అభివృద్ధి అని అన్నారు. పర్యావరణం దెబ్బతినడానికి మానవ తప్పిదలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇపో ఆర్గనైజర్స్ పి.శివ కుమార్,శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఎపిలోని తెలంగాణ హోంగార్డులు స్వరాష్ట్రానికి బదిలీ

ఎఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ హోంగార్డులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) జిల్లా సమితి ఆధ్వర్యంలో హోంగార్డుల పక్షాన ఎల్‌బి నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ ప్రవీణ్ కుమార్‌ని మంగళవారం వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, పి శివ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ సంయుక్తంగా మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా తెలంగాణ స్థానికతకు చెందిన హోంగార్డులు ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్నారని, తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ హోంగార్డులు పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ స్థానికతకు చెందిన హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెలక్ట్ అయినారు. రాష్ట్ర విభజన జూన్ 2014 తరువాత వారంతా ఆంధ్రప్రదేశ్‌లో ఉండిపోయారని, అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చడం జరిగినా, హోరంగార్డులను మార్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, కుటుంబం తెలంగాణలో ఉండటం వలన, మానసికంగా, కుటుంబపరంగా, డ్యూటీకి హాజరుకావడానికి, రవాణాపరంగా, ఆర్థికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. హోంగార్డుల తల్లితండ్రులు వృద్ధాప్యంలో ఉండంటం వలన, వారి బాగోగులు చూసుకోలేకపోతున్నారన్నారు. కొంత మంది పిల్లలు ఆంధ్రప్రదేశ్‌లో విద్యను కొనసాగిస్తున్నారని, వారు భవిష్యత్తులో తెలంగాణ స్థానికతను కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌కు హోంగార్డులు బదిలీ చేయడానికి అభ్యంతరం లేదని తెలిపినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలయాపన చేసి స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటేష్, గణేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## మే15 వరకు శిల్పా లేఔట్ రెండో దశ ఫ్లైఓవర్ పనులు పూర్తి

జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎస్ఆర్‌డిపి ద్వారా చేపట్టిన శిల్పా లే ఔట్ రెండో దశ గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ పనులు వచ్చే నెల మే 15వ తేదీలోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి ప్రాజెక్టు ఇంజనీరింగ్ ధికారులను ఆదేశించారు. ఎఆర్‌డిపి పనులను కమిషనర్, అదనపు కమిషనర్ శివ కుమార్ నాయుడుతో కలిసి ఇంజనీరింగ్(ప్రాజెక్టు), టౌన్ ప్లానింగ్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌డిపి పనులపై చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి కమిషనర్‌కు వివరించారు. శిల్పా లేఔట్ రెండో దశ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో సర్వీస్ రోడ్డు పూర్తి చేయడానికి ఇంకా 5 ఆస్తులను సేకరణ పూర్తయితే, మే 15 వరకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ కమిషనర్‌కు వివరించారు. కమిషనర్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు ఫోన్ చేసి 5 ఆస్తులను సత్వరమే సేకరించాలని సూచించారు. శాస్త్రిపురం, ఫలక్‌నుమా ఆర్‌ఓబి పనులు రైల్వే పోర్షన్ పనులు కొనసాగుతున్నాయని, ఆ పనులను జూన్ మాసం వరకు పూర్తి అవుతాయని చీఫ్ ఇంజనీర్ వివరించారు. రైల్వే పోర్షన్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు రైల్వే చీఫ్ ఇంజనీర్‌తో సమన్వయంతో ఆర్‌ఓబి మిగిలిపోయిన త్వరగా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఎస్ఆర్‌డిపి ద్వారా చేపట్టిన పనులకు భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు జోనల్ కమిషనర్‌లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఎప్పటికప్పుడు పెండింగ్ భూసేకరణపై జోనల్ స్థాయిలో సమీక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శివ కుమార్ నాయుడు, చీఫ్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్) భాస్కర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ఎస్‌బిహెచ్ స్టాఫ్ అసోసియేషన్ వెల్ఫేర్ ట్రస్ట్



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : సీనియర్ సిటిజన్లకు సౌకర్యవంతమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో చెంద్ర రాజేశ్వరరావు(సిఆర్) ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌బిహెచ్ స్టాఫ్ అసోసియేషన్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు కొనియాడారు. మంగళవారం హైదరాబాద్ కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో సీనియర్ సిటిజన్లకు వంటకాలను తాజాగా తయారు చేయడానికి సిఆర్ ఫౌండేషన్ హోమ్ ఫర్ ఏజ్డ్ వంటగదిలో ఎస్‌బిహెచ్ స్టాఫ్ అసోసియేషన్ వెల్ఫేర్ ట్రస్ట్ వారి ఉదార ఆర్థిక సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన కోల్డ్ రూమ్‌ను చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్ రెడ్డి, ఆంధ్ర బ్యాంకు మాజీ డైరెక్టర్ బిఎస్ఆర్ మోహన్ రెడ్డిలతో కలిసి ఎస్‌బిహెచ్ అసోసియేషన్ మేనేజింగ్ ట్రస్టీ శైలేంద్ర లిమాయే ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కోల్డ్ రూమ్‌ను ప్రారంభించడంతో నివాసితుల జీవన పరిస్థితులను మెరుగుపరిచే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసిందన్నారు. సిఆర్ ఫౌండేషన్‌కు సహకరించాలన్న సదుద్దేశంతో ఎస్‌బిహెచ్ స్టాఫ్ అసోసియేషన్ వెల్ఫేర్ ట్రస్ట్ వారి ఉదార ఆర్థిక సహాయంతో కోల్డ్ రూమ్ సాధ్యమైందన్నారు. కోల్డ్ రూమ్‌లో ఆహార పదార్థాలు కూరగాయలు ఉంచడం ద్వారా నివాసితులు తాజా,పోషకమైన భోజనం పొందేందుకు దోహదపడుతుందన్నారు. వృద్ధాప్యంలో సౌకర్యవంతమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో సిఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషికి దాతలు చేస్తున్న సహాయ సహకారాలు వెలకట్టలేనివని అన్నారు. అనంతరం ఎస్‌బిహెచ్ ట్రస్టీలను సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట రెడ్డి,శాలువాలతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిఆర్ ఫౌండేషన్ హోమ్ ఫర్ ఏజ్డ్ డైరెక్టర్,ట్రెజరర్ వి చెన్నకేశవరావు నిర్వహించగా కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆపరేటింగ్ ట్రస్టీ ఆర్.శ్రీకాంత్ రెడ్డి,ట్రస్టీలు కె నరహరి, వైయస్ నాగిరెడ్డి, సిఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ కుమార్,కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు,వృద్ధాశ్రమ కమిటీ మెంబర్స్ ఎన్.రాజేంద్ర రావు,టి తాన్యా,డాక్టర్ గోపీచంద్, వెంకటేశ్వర రావు, ఆశ్రమ వాసులు, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : ప్రపంచ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు, సోషలిజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన, సోవియట్ యూనియన్ వ్యవస్థాపకుడు కామ్రేడ్ వ్లాదిమిర్ ఇల్యీచ్ ఉల్యానోవ్ లెనిన్ 155వ జయంతిని హయత్ నగర్ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలున్నాయో విశ్లేషించాలని, లేకపోతే ప్రజలు మోసపోతూనే ఉంటారు, అని లెనిన్ హెచ్చరికను గుర్తు చేస్తూ, ప్రజలలో రాజకీయ అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లెనిన్ జీవిత విశేషాలను తెలియజేస్తూ, ఆయన విప్లవాత్మక దృక్పథాన్ని యువతలోకి తీసుకురావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశివర్ధన్‌రెడ్డి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల కార్యదర్శి కొప్పుల సరిత, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రాములు, రాజు, మమత, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చిక్కుళ్ల శివప్రసాద్



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సరూర్‌నగర్‌కు చెందిన చిక్కుళ్ల శివప్రసాద్ ను నియమిస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి నియామకపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పాటుపడుతానని వెల్లడించారు. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాకార్యదర్శి నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇంతియాజ్ గుల్జాన్, డివిజన్ ఉపాధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి

టియుడబ్ల్యుజె (ఐజెయు) మఫీషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్



ప్రజాపక్షం/షాద్‌నగర్ : అర్హులైన జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు యూనియన్ అన్ని విధాల కృషి చేస్తుందని టియుడబ్ల్యుజె (ఐజెయు) మాఫిషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ వివరించారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణ శివారులోని ఎన్‌హెచ్ 44 కన్వెషన్‌లో టియుడబ్ల్యుజె (ఐజెయు) రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, సంయుక్త కార్యదర్శి రఘువేందర్ యాదవ్, ప్రింట్ మీడియా జిల్లా కార్యదర్శి దన్నారం రమేష్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, త్వరలోనే పరిష్కారం కావడంతోపాటు అర్హులైన ప్రతి జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇళ్ల స్థలాలు వస్తాయని తెలిపారు. టియుడబ్ల్యుజె (ఐజెయు) సంఘం ప్రభుత్వానికి అనుసందానంగా పని చేస్తుందని వివరించారు. కాగా షాద్‌నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా నర్సింహాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టియుడబ్ల్యుజె (ఐజెయు) డివిజన్ అధ్యక్షునిగా నర్సింహా (ఎన్‌టివి), ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ (స్టూడియో 18), సలీం (1టివి), శివ (సివిఆర్ టివి), ప్రధాన కార్యదర్శిగా ఫయాజ్ (బిగ్ టివి), సంయుక్త కార్యదర్శిగా విష్ణు (6టివి), రాజు (మెగాటివి), సాబెర్ (అన్నటివి), కోశాధికారిగా రజాక్ (యున్విఫ్ టివి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజాషోయల్, జగన్, శ్రీకాంత్, శ్రావణ్ గౌడ్‌పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ నిధులు దుర్వినియోగం చేసిన ఆరు ఆసుపత్రులు సీజ్

రంగారెడ్డి జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు




ప్రజాపక్షం/ సరూర్‌నగర్ : ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు దుర్వినియోగం చేసిన ఆరు ఆసుపత్రులను సీజ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సరూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హస్తినాపురంలోని డెల్టా హస్పిటల్, బిఎన్‌రెడ్డినగర్‌లోని శ్రీ రక్షా హస్పిటల్, సాగర్‌రింగ్‌రోడ్డు సమీపంలోని హిరణ్య హస్పిటల్, బైరామల్‌గూడలోని మోహన్‌మల్టీ స్పెషలిటీ హస్పిటల్, సాయి తిరుమల హస్పిటల్, సరూర్‌నగర్‌లోని ఎంఎంవి ఇందిరా హస్పిటల్, సాయి ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లతో పాటు నిబంధనలకు విరుద్ధంగా సిఎంఆర్‌ఎఫ్ నిధుల కోసం నకిలీ సర్టిఫికేట్‌లను సృష్టించి ప్రభుత్వానికి ధరఖాస్తు చేశారు. ఈ విషయం సాధారణ పరిపాలన విభాగం అధికారులు, సిఐడి విభాగం అధికారులు చేసిన విచారణలో నిధులు దుర్వినియోగం చేసిన విషయం బట్టబయలు అయ్యింది. వీరి సూచన మేరకు డిప్యూటీ డిహెచ్‌ఎంఒ డాక్టర్ గీత తన సిబ్బందితో కలిసి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదులు వస్తే ఎంతటివారైన ఉపేక్షించకుండా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్‌ఎంపి వ్యవవస్థకు వ్యతిరేకం కాదని డాక్టర్ పేరు లేకుండా వైద్యం చేసుకోవచ్చని అన్నారు. ఇటీవల షాద్‌నగర్, శేరిలింగంపల్లి, మియాపూర్, హఫీజ్‌పేట్ లలో కొన్ని హస్పిటల్స్‌ను సీజ్ చేశామని తెలిపారు. నకిలీ వైద్యం చేసే వారిని నివారించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రాథమిక చికిత్స పెట్టుకోవచ్చు కానీ అంతకు మించి హస్పిటల్ పెట్టుకోని బెడ్‌లు ఏర్పాటు చేసి వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించా రు. ఇప్పుడు హస్పిటల్స్ ను సాధారణ పరిపాలన విభాగం సిఐడి నుండి క్లీన్ బీట్ వస్తే తప్ప వాటిని తెరిచే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పూర్ణిమ, సరూర్‌నగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చన, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె. శ్రీనివాసులు, డాక్టర్ వెంకట్‌రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా బాధిత రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/యాచారం : ఫార్మా బాధిత రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫార్మాసిటి గ్రామాలైన మేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన ఫార్మా ఉద్యమ నాయకులు, రైతులు యాచారం మండల కేంద్రంలోని సాయిశరణం గార్డేన్ వద్ద నిర్వహిస్తున భూ భారతి అవగాహణ సదస్సు వద్దకు పెద్దెత్తున తరలి వచ్చారు. భూ భారతి అవగాహణ సదస్సులో ఫార్మా వ్యతిరేఖ ఉద్యమ నాయకులు అందోళన చేస్తారని గమనించిన పోలీసులు ఇబ్రహింపట్నం ఎసిపి కెపివి రాజు, గ్రీన్ ఫార్మాసిటి సి కృష్ణం రాజు అధ్వర్యంలో పోలీసులను పెద్దెతున అక్కడికి చేరుకున్నారు. సమావేశ మందిరంలో కూర్చున్న ఫార్మాసిటి వ్యతిరేఖ పోరాట సంఘం నాయకులు, రైతులను ఎసిపి బయటికి తీసుకోచ్చి ఎంఎల్‌ఏతో మాటాడిస్తాను మీరు ఎలాంటి అందోళన చేయవద్దని రైతులను కోరారు. ఎసిపి సూచన మేరకు ఎంఎల్‌ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి తో మాట్లాడించారు. రైతులకు అండగా ఉంటామని, రైతుల పేర్లను అన్‌లైన్‌లో నమోదు చేయిస్తాం, రైతు బంద్ వచ్చే విధంగా చూస్తామని ఎంఎల్‌ఏ హామి ఇచ్చారు. రైతులందరికి రైతు బరోసా వచ్చేవిధంగా చూస్తానన్నారు. రైతు లకు అండగా ఉంటామని , విషపూరిత కంపెనీలు రాకుండా చూస్తానని అన్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చేందుకు అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/దోమ:** పరిగి నియోజకవర్గంలోని దిర్సంపల్లి, ఐలాబాద్ తండా, గోవింద్ బుద్యతండా, బట్లచందారం గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరి, నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు ఈ విద్యాసంవత్సరం నుండి ప్రారంభమవుతున్నాయని తెలిపారు. పూర్తిగా ఇంగ్లీష్ మీడియం లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధనాభ్యసనం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గోన్నారు.



## అంభీర్ చెరువులో నూతనంగా డ్రైనేజీ లైన్ నిర్మించండి

మంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో గల అంభీర్ చెరువులో నూతనంగా డ్రైనేజీ పైపులైన్‌ని నిర్మించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రగతినగర్ ప్రజల విన్నపం మేరకు అంభీర్ చెరువు కలుషితం కాకుండా నూతనంగా డ్రైనేజీ పైపులైన్‌ని నిర్మించాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమస్యపై సానుకూలంగా స్పందించినట్లు కూన తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రజిత్ రెడ్డి పాల్గొన్నారు.



## సేవా భావంతో చలివేంద్రాలు నిర్వహణ

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** వేసవికాలంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు నెలకొల్పేందుకు సేవా భావంతో ముందుకు రావాలని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ సూచించారు. సంతోషిమానగర్ ప్రాంతంలోని డీమార్ట్ సమీపంలో జగదీష్ యాదవ్, రఘువీర్ యాదవ్‌లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు శివగౌడ్,అనీల్‌గౌడ్,శరత్ ప్రసాద్, యాదయ్య, వెంకటరమణ, రేఖ తదితరులు పాల్గొన్నారు.



## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/పరిగి:** పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చెరువు వైపు వెళ్లేందుకు సిసి రోడ్డు పనులను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల సత్యనారా యణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పొలాలకు వెళ్లేందుకు రైతులు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సహకారంతో రైతులకు రవాణా మెరుగుపడుతుందని సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో రైతులకు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డుకు వెళ్లేందుకు సౌకర్యంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు, జంగయ్య, వేమరెడ్డి, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## ఎస్‌సి బస్తీలో సహపక్తి భోజనం

**ప్రజాపక్షం/నాగారం:** భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌సి బస్తీలో ఎర్ర వామన్ ఇంట్లో మున్సిపల్ మాజీ చైర్మన్,బిజెపి నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక భోజనం చేసి సామాజిక సమానత్వానికి మద్దతు తెలిపారు.అంబేద్కర్ స్ఫూర్తితో మనమంతా ఏకత్వ భావనతో జీవించాలని సమాజంలోని అన్ని వర్గాల మధ్య సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు యాదవ్, మాజీ ఎంపిటిసి టి బలరాం,మాజీ కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మి , వేణుగోపాల్, కౌకుట్ల రాహుల్ రెడ్డి,జూపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.







# సమృద్ధిగా నీటి సరఫరాకు చర్యలు

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నీటి కొరత లేకుండా సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ సభపతి ప్రసాద్‌కుమార్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమవేశానికి స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎంపి కొండవిశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, యాదయ్య, రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, పాల్గోని వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫర చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగమించేందుకుగాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుంది అని అన్నారు. నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండ అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందించే ఒహెచ్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని అన్నారు. ట్రాన్స్ ఫార్మర్‌ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్నా రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అదేశించారు. అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి , మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటి ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులను అదేశించారు. రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్నబియ్యంను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని స్పీకర్ తెలిపారు. అనంతరం వసతి గృహాలకు వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సుధీర్, ఆర్‌డిఒ వాసుచంద్ర తదితరులు పాల్గోన్నారు. అనంతరం పోషణలోపం ఉన్న పిల్లలకు పోషణపక్షం ఆరోగ్యం ముగింపు కార్యక్రమంలో ఎంపి కొండవిశ్వేశ్వర్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ పోషణ అబియంను పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపకాయాన్నితగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చేందుకు ఈ ఉత్సవాలు ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, అధికారులు ఇన్‌ఛార్జి డిడబ్లు జయసుధ, సిడిపిఒ రజిత, వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ ఆన్స్ పాఠశాలపై చర్యలకు డిమాండ్

**ప్రజాపక్షం/చర్లపల్లి:** విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని సెయింట్ ఆన్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఓపెనింగ్ పర్మిషన్స్ ఇస్తున్న విద్యాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్)మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇసిఐఎల్‌లోని సెయింట్ ఆన్స్ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ ఉబ్బుంటేనే అడ్మిషన్ ఇస్తామన్న సెయింట్ ఆన్స్ పాఠశాల తీరును ఏమిటని ప్రశ్నించిన యువజన సంఘనేతను దుర్భాషలాడిన యాజమాన్య విధానాలు అప్రజాస్వామికమని. ఒకవేళ విద్యాహక్కు చట్టంను సెయింట్ ఆన్స్ అమలు చేసినట్టయితే ఆర్థికంగా వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టి బిసి మైనారిటీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు రాయితీతో అడ్మిషన్లు పొందే వారు కదా అన్నారు. సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం ధనార్జనే ధ్యేయంగా డబ్బులకే ప్రాధాన్యతనిస్తుందని విద్యార్థులకు రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తే యువజన సంఘ ప్రతినిధులను పనికి మాలిన వ్యక్తులుగా అభివర్ణించడం సరికాదన్నారు. కొత్తగా ఒక పాఠశాలను ప్రారంభించాలం టే తనిఖీ ఫీజు, డిపాజిట్ తదితరాలకు బడి ప్రాంగణం విస్తీర్ణాన్ని బట్టి లక్ష నుండి 2 లక్షల వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు ఫీజు చెల్లించాలని, అగ్నిమాపక శాఖ ఎన్ఎసి, ట్రాఫిక్ పోలీసుల క్లియరెన్స్, శానిటరీ సర్టిఫికెట్ పాఠశాల భవనం పటిష్టత ధ్రువ పత్రాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నేతలు గిరిబాబు, శేఖర్, నదీమ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లాకు ఫస్టియర్‌లో ప్రథమ, సెకండియర్‌లో తృతీయ స్థానాలు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన 2024 25 ఏడాది ఇంటర్ పరీక్షా ఫలితాలలో మేడ్చల్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి సంవత్సరానికి గాను ప్రథమ స్థానం, ద్వితీయ సంవత్సరానికి గాను మూడవ స్థానాన్ని దక్కించుకొందని జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖాధికారి కిషన్ తెలిపారు. మొదటి సంవత్సర పరీక్షల్లో జిల్లా నుండి 67;266 మంది విద్యార్థులు హాజరు కాగా 77.59 శాతంతో 52,190 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సర పరీక్షల్లో జిల్లా నుండి 61,500 మంది విద్యార్థులు హాజరు కాగా 48,022 మంది 78.08 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. దీంతో పాటు ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరానికి గాను హాజరైన 1,384 మంది విద్యార్థుల్లో 813 మంది, రెండవ సంవత్సరానికి గాను హాజరైన 1,034 మంది విద్యార్థుల్లో 704 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన తెలిపారు.

### మేడ్చల్ జిల్లా విద్యార్థినికి స్టేట్ ర్యాంక్



ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో మూడు చింతలపల్లి మండలంలోని ఆద్రాస్‌పల్లి గ్రామానికి చెంది న నర్సింలు, లక్ష్మి దంపతుల కుమార్తె వైష్ణవి ఎంపిసిలో 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి జిల్లావ్యాప్తంగా రాష్ట్ర ర్యాంక్ సాధించింది.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన, గుణాత్మకమైన విద్యాబోధన




**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం స్వప్నా రెడ్డి కోరారు. మంగళవారం మూడుచింతపల్లి మండలం లక్ష్మాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కరపత్రాలను ముద్రించి పంపిణి చేశారు. అనంతరం హెచ్‌ఎం స్వప్న రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను బోదిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అనవసరంగా డబ్బులు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గ చూపకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ సింగం అంజనేయులు, మాజి ఎంపిటిసి నాగరాజు, మాజి సర్పంచ్ కటికెల శ్యామల, యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ, స్థానిక రిపోర్టర్ సింగం పవన్‌కుమార్, యువకులు శ్రీనివాస్‌చారి, అశోక్‌చారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటి, ఇన్ ఫ్రా రంగాల్లో హైదరాబాద్ ముందంజ

ఇండియన్ రోడ్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోరంజన్ పరిడా

**ప్రజాపక్షం/ నిజాంపేట్:** ఐటి, ఇన్ ఫ్రా రంగాల్లో హైదరాబాద్ ముందంజలో ఉందని సిఆర్‌ఆర్‌ఐ సంచాలకులు, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మనోరంజన్ పరిడా అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి విఎన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రహదారుల వ్యవస్థలో భూకృత్రిమ పదార్థాలవినియోగం పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. కేంద్ర రోడ్డు పరిశోధన సంస్థ (సిఆర్‌ఆర్‌ఐ), భారత ప్రభుత్వ వస్త్రమంత్రిత్వ శాఖ ప్రాయోజిత జాతీయ సాంకేతిక వస్త్ర సాధన పథకం కింద విఎన్‌ఆర్ విజెఐఈటితో కలిసి సివిల్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఆర్‌ఆర్‌ఐ సంచాలకులు, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మనోరంజన్ పరిడా విచ్చేసి మాట్లాడుతూ రహదారుల పరిణామంలో భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉండటానికి 73 ఏళ్లుగా సిఆర్‌ఆర్‌ఐ, 90 ఏళ్లుగా ఐఆర్‌సి కృషి చేస్తున్నాయని వివరించారు. విఎన్‌ఆర్ విజెఐఈటి వంటి పేరెన్నిక గన్న విద్యా సంస్థతో సిఆర్‌ఆర్‌ఐ, ఐఆర్‌సి కలిసి సంయుక్త సాంకేతిక సదస్సు నిర్వహిణ, ఇంటర్న్‌షిప్‌ల అవకాశాలు వంటి భాగస్వామ్యానికి ఈ శిక్షణా కార్యక్రమం నాంది కానుందని పేర్కొన్నారు. భూకృత్రిమ పదార్థాలు (జియో సింథెటిక్స్) ఎన్నో ప్రయోజనాలు కలిగినా కూడా వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా, ఎలా వాడాలో అక్కడ, అలా మాత్రమే వాటి వినియోగం ఉండాలని, ఐఆర్‌సి ఏటా వెలువరించే ఆచరణ సూత్రాల పై, ప్రమాణాల పై ఈ ఐదు రోజుల శిక్షణ ద్వారా అవగాహనను పెంచుకోవాలని సూచించారు. అనంతరం సిఎస్‌ఆర్‌ఐకి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ పులికంటి సుబ్రహ్మణ్య ప్రసాద్, డాక్టర్ కైతా రవిందర్, గొట్టిముక్కల భరత్‌లు మాట్లాడుతూ రహదారి భద్రతను, ప్రమాణాలను పెంచడానికి తగిన ఆధునాతన సాంకేతికతల గురించి వీరంతా తెలుసుకోవాలని అభిలషించారు.



సిఆర్‌ఆర్‌ఐ ఏటా 20 శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుందని, పరిశోధకులకు ఎంతో ఉపయుక్తమైన ఇలాంటి కార్యక్రమాలను సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిడి నాయుడు, కళాశాల సంచాలకులు చెన్నకేశవ రావు, ప్రొఫెసర్ సీతా రామాంజనేయులు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.రామూజీ, ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ వంశీ నాగరాజు, సివిల్ ఇంజనీరింగ్ విభాగ సహాయాచార్యులు నాగ తేజ పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభించిన డిసిపి సురేశ్ కుమార్

**ప్రజాపక్షం/ నిజాంపేట్:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాలానగర్ జోన్ డిసిపి సురేశ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ మాట్లాడుతూ మండుతున్న ఎండల తాకిడి నుండి కొంతమేర ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మెదక్ జిల్లాతో పాటు అనేక పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్‌ల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో జీడిమెట్ల సిఐ మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడేనా?

అధికారుల పర్యవేక్షణాలోపం.. పంచాయతీ ఆదాయానికి గండి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అక్రమ నిర్మాణాలకు అదికారులు వత్తాసు పలకడంతో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మండలానికి కూత వేటు దూరంలోని రాజీవ్ రహదారికి ఆనుకుని ఉన్న ఓ వెంచర్ పక్కకు ఈ అక్రమ నిర్మాణాల తంతు జరుగుతున్న అటువైపు మండల అధికారి, ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి కన్నెత్తి కూడ చూడకపోవడంతో పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. అలియాబాద్ రెవెన్యు పరిధిలోని సర్వే నెంబర్ 492లో సుమారు 61 గుంటల విస్తీర్ణంలో విడివిడిగా మూడు భవనాలను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణాలు పూర్తయ్యేవరకు పరిస్థితి వచ్చిందంటే అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అనుమతులు లేకున్నా దర్జాగా పనులు చేస్తున్న ఆపేవారే లేరని గ్రామస్థులు అంటున్నారు. గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారి పట్టించుకోవడం లేదని, వారికి ముడుపులు ముడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి విషయంపై పంచాయతి అధికారి వివరణ కోరేందుకు అలియాబాద్ పంచాయతికి వెళ్లగా కార్యదర్శి రాలేదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## తహసీల్దార్‌పై రైతుల ఫిర్యాదు



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రెవెన్యూ అధికారులకు మరిన్ని అధికారాలను కట్టబెడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి ప్రవేశ పెడుతున్న తరుణంలో కీసర మండల తహసీల్దార్ అశోక్ కుమార్ కొంత మందితో లాలూచి పడి తమ హక్కులు కాలరాచేలా అడ్డుకొంటున్నారంటూ రైతులు జిల్లా కలెక్టర్‌కు మంగళవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. ఫిర్యాదస్తులైన నాగారంమున్సిపల్ పరిధిలోని రాంపల్లి దాయార ప్రాంతానికి చెందిన రైతులు కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో దీనికి సంబంధించి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాంపల్లి దాయారలోని సర్వే నంబరు 617లో పది మంది రైతులకు 13.02 ఎకరాల పట్టా భూమి ఉండగా దాని పక్కనే 618 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంది. తమకు చెందిన పట్టా భూములకు గాను ప్రభుత్వ భూములతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొద్ది కాలం క్రింతం కీసర తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన దరిమిలా అధికారులు సర్వే చేసి సరిహద్దులు చూపించి రాళ్లు సైతం వారి సమక్ష్యంలో పాతించారు. ఇంతలోనే తహసీల్దార్ అశోక్ కుమార్ ఈ విషయంలో జోక్యం చేసుకొని తమ పట్టా భూముల వద్దకు వచ్చి ఎలాంటి విషయం తెలియ చేయకుండా తామేర్పాటు చేసుకొన్న సరిహద్దు రాళ్లు తొలగించారు. తాము ప్రభుత్వ భూములు కావాలని ఏ మాత్రం ఆశించటం లేదని, తమ పట్టా భూములు తమకు దక్కేలా చూస్తే చాలని, ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడుకోచ్చని, ఈ విషయంలో తాము ఏ మాత్రం అడ్డుకోవటం కానీ చేయమని రైతులు కోరారు. కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో రాంపల్లి దాయార ప్రాంతానికి చెందిన రైతులు ఆర్. శ్రీనివాసరెడ్డి,వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆర్.రాజిరెడ్డి, కంసాని బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, రమేష్, చంద్రశేఖర్‌లు ఉన్నారు. ఈ విషయమై కీసర తహసీల్దార్ వెంకటరెడ్డిని సంప్రదించగా కొంత మంది అందించిన ఫిర్యాదుల మేరకే రైతుల భూములకు చెందన సరిహద్దు రాళ్లు తొలగించానని తెలిపారు.

## బిఆర్‌ఎస్ రజతోత్సవ సభల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్‌ఎస్ రజతోత్సవ సభలకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గౌతం నగర్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పిలుపిచ్చారు. మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో సభకు సంబంధించి పోస్టర్ల ను విడుదల చేసి పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలోనే ప్రజా వ్యతిరేకత ను కూడబెట్టుకొన్న కాంగ్రె స్ ప్రభుత్వాన్ని గద్దె దించేలా పార్టీ కార్యకర్తలు సమిష్టిగా ప్రజలను చైతన్యపరచాలన్నా రు.

